


విద్యుత్ సంస్థల్లో బిసి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd





'రూ.28 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రూ.1.47 లక్షల కోట్లకు ఎందుకు పెంచారు'


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 49 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- ఆదివారం 18 ఫిబ్రవరి 2024


## ప్రత్యేక లేఖతో కేసీఆర్‌కు బర్త్‌డే విషెష్ చెప్పిన సీఎం రేవంత్...




**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 71వ పడిలోకి అడుగు పెడుతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్‌కు ప్రత్యేకంగా లేఖ పంపించారు సీఎం రేవంత్.'కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి.. మీరు 70 ఏళ్లు పూర్తి చేసుకుని మరో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మీకు జన్మదిన శుభాకాంక్షలు. మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.' అని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ లేఖను పంపారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ బర్త్‌డే..కాగా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు అభిమానులు. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు కేసీఆర్ బర్త్‌డేను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తున్నారు. ఊరూ.. వాడా.. గల్లీ గల్లీలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కేసీఆర్‌ను విష్ చేస్తున్నారు. మరికొందరు అన్నదానాలు, రక్తదానాలు, ఆస్పత్రిలో పండ్ల దానాలు, బెడ్ షీట్స్ దానాలు చేస్తున్నారు.

## నేడు ఆంధ్ర పెరియర్ డాక్టర్ జయ గోపాల్ 'సంస్మరణ" సభ

### - తెలుగు రాష్ట్రాల నాస్తికులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలి




**హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత నాస్తిక సమాజం-సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే భారత నాస్తిక సమాజం వ్యవస్థాపకుడు ఆంధ్ర పెరియర్ డాక్టర్ జయ గోపాల్ 'సంస్మరణ" సభకు భారత నాస్తిక సమాజం సంఘం హక్కుల నాయకులు, హేతువాద, మానవతావాదులు, ప్రజాస్వామిక, ప్రజాతంత్ర వ్యక్తులు, హక్కుల సంఘం నాయకులు భారత నాస్తిక సమాజం తరలివచ్చి విజయవంతం చేయాలని, భారత నాస్తిక సమాజం పిలుపునిచ్చారు. ప్రపంచంలో మానవ హక్కులు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మానవతా హక్కుల కోసం గొంతెత్తిన మానవతా సూర్యుడు, మానవతావాది అని, మానవులంతా మత మూఢ విశ్వాసాలను విడనాడి శాస్త్రీయ నవ సమాజం కోసం పయనించాలని దారి చూపిన దిక్సూచి డాక్టర్ జయ గోపాల్ అని హక్కుల నాయకులు అన్నారు. తన జ్ఞాపకాలను భవిష్యత్తు తరాలకు అందించడం కోసం నేడు (ఆదివారం) హనుమకొండ లోని భీమారం రోడ్డులో పెరియర్ భవన్ లో సంస్కరణ సభ జరుగునున్నదని, ఈ కార్యక్రమానికి నాస్తిక సమాజం, ప్రజా సంఘు నాయకులు, మూఢనమ్మకాల నిర్మూలనకై పోరాడే సంఘు నాయకులు, పదార్థవాదులు, కమ్యూనిస్టులు, హేతువాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారత నాస్తిక సంఘం నాయకులు కోరారు.

## 'పుష్ప ది రైజ్'కు అరుదైన గౌరవం



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెర్లిన్ 74వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు జర్మనీకి వెళ్లారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. కాగా అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ'పుష్ప ది రైజ్' సినిమాను బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో స్పెషల్ స్క్రీనింగ్ చేయడం విశేషం. దీంతో 'పుష్ప ది రైజ్'కు దక్కిన ఈ అరుదైన గౌరవంతో ఐకాన్ స్టార్ అభిమానులు ఆనందంలో వున్నారు. ఇక 2021లో బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'పుష్ప ది రైజ్' సినిమాకు గాను అల్లు అర్జున్‌కు జాతీయ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'పుష్ప- ద రూల్' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 15న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## భక్తుల కోసం ప్రత్యేక రైళ్లు ఏర్పాటు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని ములుగు జిల్లాలో ఈనెల 21న ప్రారంభమయ్యే ప్రసిద్ధ గిరిజన జాతర సమ్మక్క సారక్క మేడారం జాతర కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది . ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు రైళ్లు నడపనున్నట్లు కేంద్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ద్వైవార్షిక కార్యక్రమం కోసం భక్తులు మేడారం వెళ్లేందుకు ఈ ప్రత్యేక రైళ్లు దోహదపడతాయన్నారు. ప్రత్యేక రైళ్లు 07017/07018 సిర్పూర్ కాగజ్‌నగర్ – వరంగల్ – సిర్పూర్ కాగజ్‌నగర్, 07014/07015 వరంగల్ – సికింద్రాబాద్ – వరంగల్ , 07019/0720 నిజామాబాద్ – వరంగల్ – నిజామాబాద్ ఈ రైళ్లు సికింద్రాబాద్, హైదరాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మంచిర్యాలు, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, భోంగీర్, జనగాం, ఘన్‌పూర్, కామారెడ్డి, మనోహరాబాద్, మేడ్చల్, ఆలేరు తదితర ప్రాంతాలకు కనెక్టివిటీని నిర్ధారిస్తాయి. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు, సంరక్షించేందుకు, గిరిజన వర్గాల సంక్షేమానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమ్మక్క సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లతో పాటు జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ తప్పులు అంగీకరించి సలహాలు ఇవ్వాలి

### - ఎదురుదాడి చేయొద్దు: సీఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పులను అంగీకరించి తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పి ఉంటే బాగుండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన తప్పులను అంగీకరించి తమ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే కొంతమేర అయినా తెలంగాణ సమాజం అభినందించేదని చెప్పారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. దీనిపై జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.నీటి పారుదల రంగంపై విపక్షాలు తమ అభిప్రాయాన్ని చెప్పాయని, అయితే గత ప్రభుత్వం గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజినీర్లతో కమిటీ వేసిందని ఆ కమిటీ నివేదికను తాను సభ ముందు ఉంచుతున్నానని సీఎం తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద కాకుండా మరోచోట ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు ఇక్కడే పునాది పడిందన్నారు. బీఆర్ఎస్ తప్పులు అంగీకరించి సలహాలు ఇవ్వాలని కానీ ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే తప్పుల తడక అని చెప్పడం విడ్డూరమన్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేయడం సరికాదని హితవు పలికారు.

## నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ- ఎఫ్14..



**శ్రీహరికోట,ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** వాతావరణ పరిస్థితులను మరింత మెరుగ్గా అధ్యయనం చేసే ప్రక్రియ ఇప్పుడు మరింత సులువు కానుంది. ఇన్‌శాట్-3డీఎస్ అనే కొత్త వెదర్ శాటిలైట్‌ను భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో) విజయవంతంగా ప్రయోగించింది. ఈ ఉపగ్రహాన్ని మోసుకొని ఎస్ఎల్వీ-ఎఫ్ 14 నింగిలోకి దూసుకెళ్లింది. 2275 కిలోల బరువుగల ఈ ఉపగ్రహాన్ని ఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టనుంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి దీన్ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది.ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైతే వాతావరణ పరిస్థితులను మరింత మెరుగ్గా తెలుసుకోవచ్చు. భూమి, సముద్ర ఉపరితల మార్పులపై అధ్యయనానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది. తద్వారా విపత్తులను ముందే పసిగట్టి హెచ్చరించవచ్చు.

## మా ముఖాలు అసెంబ్లీ టీవీలో చూపించరా? : హరీశ్ రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో శనివారం ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఈ అంశంపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనను అసెంబ్లీ టీవీలో చూపించరా? అని ప్రశ్నించారు. తన ఇంటి నుంచి ఫోన్ చేసి మరీ అడుగుతున్నారని వ్యాఖ్యానించారు. నన్ను తప్ప అందర్నీ చూపిస్తున్నా రన్నారు. మా ముఖాలు కూడా చూపించకుండా ఇంత అన్యాయమా? అని మండిపడ్డారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందించారు. అలాంటిదేమీ లేదని అందర్నీ చూపిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్ధాలు చెప్పారని హరీశ్ రావు మండిపడ్డారు. శ్వేతపత్రంలోని తప్పుల తడకలను చదివి ప్రజలకు వినిపిస్తామన్నారు. గత ప్రభుత్వంపై పదే పదే అబద్ధాలు చెప్పడం ద్వారా అవే నిజమని ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, మధ్యాహ్నం మంత్రి శ్రీధర్ బాబుతో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ అయ్యారు.

## ట్రంప్‌కు రూ. 3వేల కోట్ల జరిమానా



**అమెరికా,ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా మాజీ అధ్యక్షుడు, మరోసారి అధ్యక్ష పీఠం ఎక్కేందుకు ఉవ్విళ్లూరుతున్న డొనాల్డ్ ట్రంప్‌కు షాక్ తగిలింది. బ్యాంకులను మోసం చేసిన కేసులో ట్రంప్‌కు న్యూ యార్క్ కోర్టు 364 మిలియన్ డాలర్లు (సుమారు 3వేల కోట్ల రూపాయలు) జరిమానాగా విధించింది.బ్యాంకులు, ఇతర వ్యాపార సంస్థలనుంచి రుణాలు పొందేందుకు ట్రంప్ తన ఆస్తుల విలువను ఎక్కువ చేసి చూపించారని అభియోగాలు నమోదయ్యాయి. అవి రుజువు కావడంతో న్యూ యార్క్ కోర్టు భారీ జరిమానా విధించింది. అంతేకాకుండా న్యూ యార్క్ కు చెందిన ఏ సంస్థలోనూ ట్రంప్ డైరెక్టర్ గాగానీ, ఆఫీసర్ గా గానీ ఉండకుండా నిషేధం విధించింది. అయితే ఈ తీర్పుపై ట్రంప్ అప్పీలుకు వెళ్లనున్నారు.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై?



## కారణ జన్ముడైన కెసిఆర్ చిరస్మరణీయుడిగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలి: హరీశ్ రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేడు పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నాయి. బహ్రెయిన్, ఖతార్ లో కూడా బర్త్ డే వేడుకలను అభిమానులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ వేదికగా కెసిఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ తెలంగాణ స్వాప్నికుడు, స్వరాష్ట్ర సాధకుడు, ఉద్యమ నాయకుడు అని కొనియాడారు. ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే మహనీయుడని అన్నారు. కారణ జన్ముడైన కెసిఆర్ చిరస్మరణీయుడిగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తన తండ్రికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. స్వయం పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని చాటి, అరవై ఏళ్ల స్వరాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసి, తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన తెలంగాణ తల్లి ముద్దు బిడ్డ కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు.

## కాంగ్రెస్‌లో చేరుబోతున్నట్లు వస్తున్న ప్రచారం అవాస్తవం

**- తమ పార్టీ కార్పొరేటర్ ఇంట్లో జరిగిన విందుకు హాజరు**

**- దీంట్లో ఎలాంటి రాజకీయ కారణాలు లేవని ఖండించిన ఈటెల**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కాంగ్రెస్ నాయకులతో మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నేత ఈటల రాజేందర్ భేటీ కావడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు బయటకు రావడంతో ఈటల కమలం పార్టీకి దూరమై తున్నట్లు ప్రచారం జోరందుకుంది. దీనిపై ఈటెల స్పందిస్తూ కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు వచ్చిన వార్తలను ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఈటల రాజేందర్ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి చేతిలో ఘోర ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఈటల పార్టీకి దూరంగా ఉంటూ రాజకీయాలపై మౌనంగా ఉంటు న్నారు. పార్టీ పలుసార్లు సమావేశాలు జరిపినా చురుగ్గా పాల్గొ నడం లేదు. దీంతో ఈటల పార్టీ మారబోతున్నారని ప్రచారం మొదలైంది.కాంగ్రెస్ నాయకులతో ఆయన విందు చేస్తున్న ఫొటోలు ఇటీవల బయటకు రావడం ఈ వార్తలకు మరి ంత బలాన్ని చేకూర్చాయి. ఆ ఫొటోలను చూపిస్తూ ఈటల కాంగ్రెస్ లో చేరినట్లు ప్రచారం ఎక్కువయ్యింది. ఈ క్రమంలో స్పంది ంచిన ఈటల రాజేందర్ కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు వచ్చిన వార్తలను ఖండించారు. ఓ కార్పొరేటర్ గృహప్రవేశంలో అందరి తో కలిసి భోజనం చేశానని ఆ సమయంలో తీసిన ఫొటోపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.

## చందానగర్‌లో అల్యూమినియం ఫ్యాక్టరీ వద్ద అగ్నిప్రమాదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని అల్యూమినియం(ఆలిండ్) ఫ్యాక్టరీ వద్ద శనివారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సినిమా షూటింగ్‌ల కోసం ఏర్పాటు చేసిన షూటింగ్ సెట్ల వెనుకాల ఉన్న డంపింగ్ యార్డులో మంటలు చెలరేగాయి. దాదాపు గంట నుంచి డంపింగ్ యార్డు కాలుతోంది. దట్టంగా పొగలు అలుముకున్నాయి. షూటింగ్ అనంతరం షూటింగ్ సెట్లకు సంబంధించిన వృథా మెటీరియల్‌ను షూటింగ్ సిబ్బంది డంపింగ్ చేస్తోంది. అయితే దీని పక్కనే ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఉంది. దీంతో మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది యత్నిస్తోంది.



# మూడేళ్లలోనే మేడిగడ్డ కూలిపోయే పరిస్థితి వచ్చింది: మంత్రి ఉత్తమ్...



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ నీటి పారుదల రంగంపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ అత్యంత ప్రధానమైనదనిఈ బ్యారేజీ కుంగిపోవడం దురదృష్టకరమని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. డిజైన్, నిర్మాణ లోపాలు, పర్యవేక్షణ లోపం వల్ల బ్యారేజీ కుంగిపోయిందని చెప్పారు. మూడేళ్లలోనే ప్రాజెక్టు కూలిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన అంశంలో నిమిషం నిడివి గల వీడియోను అసెంబ్లీలో ఉత్తమ్ విడుదల చేశారు.మేడిగడ్డకు ఈ పరిస్థితి రావడానికి గత ప్రభుత్వ నిర్వాకం, అవినీతే కారణమని ఉత్తమ్ చెప్పారు. రూ. 1,800 కోట్లతో టెండర్లను పిలిచి అంచనా వ్యయాన్ని పెంచుకుంటూ పోతూ రూ. 4,500 కోట్లకు తీసుకెళ్లారని అన్నారు. ఈ విషయాన్ని గమనిస్తే ఎంత అవినీతి జరిగిందో అర్థమవుతుందని చెప్పారు. గత ఏడాది అక్టోబర్ 21నే మేడిగడ్డ కుంగిపోయిందనికాంగ్రెస్ అధికారంలోకి వచ్చేంత వరకు కూడా ఆ అంశంపై కేసీఆర్ మాట్లాడలేదని దుయ్యబట్టారు. డిజైన్, పర్యవేక్షణ లోపం కారణంగానే మేడిగడ్డ ప్రమాదానికి గురైందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తన నివేదికలో తెలిపిందని అన్నారు.అన్నారం బ్యారేజీలో నిన్నటి నుంచి లీకేజీ మొదలయిందని ఉత్తమ్ తెలిపారు. ఈ బ్యారేజ్ కూడా కుంగేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నారం బ్యారేజీని పరిశీలించేందుకు ఎన్డీఎస్ఏ అధికారులను పిలిపించామని ఈ బ్యారేజ్ కు కూడా ప్రమాదం పొంచి ఉందని అధికారులు తెలిపారని చెప్పారు. బ్యారేజ్ లో నీటిని కొంతమేర ఖాళీ చేయాలని సూచించారని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఆర్థికంగా నిరుపయోగమని ఉత్తమ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు రూ. 81 వేల కోట్లకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపిందని అయితే, రూ. 1.47 కోట్లకు వ్యయం పెరిగిందని చెప్పారు. ఇప్పటి లెక్కల ప్రకారం ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ. 2 లక్షల కోట్లు కావాలని అన్నారు. ఎలాంటి సర్వే చేయకుండానే మల్లన్న సాగర్ ప్రాజెక్టును నిర్మించారని చిన్నపాటి భూప్రకంపన వచ్చినా ఈ ప్రాజెక్టుకు ప్రమాదమేనని కాగ్ హెచ్చరించిందని తెలిపారు. మల్లన్న సాగర్ పరిధిలోని ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని కాగ్ హెచ్చరించిందని చెప్పారు.

# విద్యుత్ సంస్థల్లో బిసి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం

**- డైరెక్టర్ పోస్టులలో 50 శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పించాలి : ఎంపి ఆర్‌కృష్ణయ్య**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యుత్ సంస్థల్లో బిసి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు , రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలుగా పెంచారని, ఆవిధంగా చూసినట్లయితే డైరెక్టర్ పోస్టులకు గరిష్ట వయస్సు పరిమితిని 62 నుండి 65 సంవత్సరాలకు పెంచవలసి ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు విద్యుత్ సంస్థల్లో బిసి, ఓసి ఉద్యోగులు చీఫ్ ఇంజనీర్ స్థాయి పదోన్నతి పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పదోన్నతుల్లో ఎస్సి,ఎస్టి ఉద్యోగులకు కల్పిస్తున్న రిజర్వేషన్లను లోపభూయిష్టంగా అమలు చేసినట్లు ఆయన ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల ఉత్తర్వుల ప్రకారం 2019లో తెలంగాణ ప్రభుత్వము విద్యుత్ సంస్థల్లో 2014 నుండి కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి బిసి, ఓసి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆదేశించినప్పటికీ, అట్టి ఉత్తర్వులు నేటికీ అమల్లోకి నోచుకోలేదన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో ,ఎస్‌పిడిసిఎల్‌లలో డైరక్టర్ పోస్టుల భర్తీకోసం ప్రకటలను జారీ చేశారన్నారు.ప్రస్తుతం విద్యుత్ సంస్థల్లో చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇంజనీర్ స్థాయి పోస్టుల్లో ఎస్సి,ఎస్టి, ఉద్యోగులు సుమారుగా 30 మంది అర్హత కలిగి ఉన్నారని తెలిపారు. గరిష్ట వయసు పరిమితిని 65కు పెంచకుండా డైరెక్టర్ ఉద్యోగుల డైరెక్టర్ పోస్టులను నియమించినట్లయితే బిసి, ఒసిలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, అందుకే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి డైరెక్టర్ పోస్టుల భర్తీలో గరిష్ట వయస్సును 62 నుంచి 65కు పించి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జాతీయ బీసీ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, తెలంగాణ విద్యుత్ సంక్షేమ సంఘం నుండి కోడెపాక కుమార్ స్వామి రాష్ట్ర అధ్యక్షులు, ముత్యం వెంకన్న గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జీ బ్రహ్మేంద్రరావు, పి యాదగిరి, డాక్టర్ చంద్రుడు, విద్యుత్ ఓసి సంఘం అధ్యకులు ఆర్. సుధాకర్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి సి. బాను ప్రకాష్, మారం శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, వేణు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'రూ.28 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రూ.1.47 లక్షల కోట్లకు ఎందుకు పెంచారు'



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరానికి ఏడాదికి రూ.25 వేల కోట్ల వ్యయం జరిగిందని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. నీటిపారుదల రంగం శ్వేతపత్రంపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా భట్టి ప్రసంగించారు. మహారాష్ట్రతో చర్చించి 148 మీటర్లకు ఒప్పించి ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు చెప్పారని, వంద కిలో మీటర్ల దూరంలోని వంద మీటర్ల వద్ద కాళేశ్వరం మొదలు పెట్టారని, రూ.28 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రూ.1.47 లక్షల కోట్లకు ఎందుకు పెంచారని మండిపడ్డారు. దనదాహంతో తెలంగాణను అతలాకుతలం చేశారని దుయ్యబట్టారు. చుక్క నీరు రాలేదని, తెలంగాణను అప్పుల పాలు చేశారని విమర్శించారు. కాళేశ్వరం నిర్వహణ గుదిబండగా మారిందన్నారు. ప్రాణహిత కింద ముంపునకు గురయ్యేది కేవలం మూడు వేల ఎకరాలు అని, పోలవరం నిర్మాణ సమయంలో రెండు లక్షల ఎకరాలు ముంపునకు గురవుతుందని, 152 మీటర్ల వద్ద ప్రాజెక్టు కట్టే ఆలోచన గత ప్రభుత్వానికి ఎందుకు చేయలేదని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మూడు వేల ఎకరాల ముంపు కోసం ప్రాజెక్టును 148 మీటర్లకు తీసుకొచ్చారని, తప్పులపై తప్పులు చేసి సమర్థించుకునే ప్రయత్నం చేయవద్దని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. తప్పులను ఒప్పుకుని ప్రభుత్వానికి సహకరించాలని బిఆర్ఎస్ ఎంఎల్ఎలకు భట్టి సలహా ఇచ్చారు.

## కులగణన పేరిట కాంగ్రెస్ ప్రజలను మభ్య పెడుతోంది: కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బిసి జనగణన ప్రవేశపెట్టడానికి స్వాగతిస్తున్నామని ఎంఎల్‌సి కవిత తెలిపారు. శనివారం ఆమె శాసన మండలిలో మాట్లాడారు. కులగణన పేరిట కాంగ్రెస్ ప్రజలను మభ్య పెడుతోందని దుయ్యబట్టారు. ఎన్నికలయ్యక కంటి తుడుపు లాగా తీర్మానం చేసిందని, రెండు అసెంబ్లీ సమావేశాలు అయ్యాక కూడా బిసిల అంశానికి అతీగతీ లేదని, కులగణన తీర్మానంలో స్పష్టత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తీరును భారత జాగృతి ఖండిస్తుందని దుయ్యబట్టారు. కుల గణనపై చట్టం చేయాలని, వెంటనే కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బిసిలకు ఈ బడ్జెట్‌లో 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిసిలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా? అని కవిత ప్రశ్నించారు.

## ప్రాజెక్టుల నాణ్యతకు బీఆర్ఎస్ తిలోదకాలు: పొంగులేటి



**హైదరాబాద్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతకు బీఆర్ఎస్ ప్రభుత్వం తిలోద కాలు ఇచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మేడిగడ్డ కూలిపోయింది గత ప్రభుత్వ హయాంలోనేనని ఆయన చెప్పారు. మరి ఆనాడు మేడిగడ్డ ప్రాజెక్టులో నీళ్లు ఎందుకు నిల్వ చేయలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్నీ తానేనని చెప్పుకునే కేసీఆర్.. ఇప్పుడు దానిపై చర్చ జరుగుతుంటే అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రాజెక్టులపై శ్వేతపత్రం మీద అసెంబ్లీలో జరిగిన చర్చలో పొంగులేటి మాట్లాడారు.కొత్త ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్ కు లేదని, కేవలం సలహాలు ఇచ్చే హక్కే ఉందని అన్నారు. చేవెళ్ల ప్రాజెక్టుకు పేరు మార్చడమే శాపంగా పరిణమించిందన్నారు.

# కాంగ్రెస్‌కు గుడ్‌బై?

**- త్వరలో బిజెపిలో చేరనున్న మధ్యప్రదేశ్ సీనియర్ నాయకుడు కమల్‌నాథ్**

**- ఆయన వెంట కుమారుడు నకుల్‌నాథ్.. - ఇటీవలి కాలంలో కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి పెరిగిన వలసలు - ఢిల్లీ చేరుకున్న తండ్రీకుమారులు**



**భోపాల్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):**లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగలుతున్నాయి. ఆ పార్టీ నుంచి సీనియర్ నాయకులు ఒక్కరొక్కరే నిష్క్రమిస్తున్నారు. తాజాగా ..మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్, ఆయన కుమారుడు నకుల్‌నాథ్ త్వరలోనే కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరనున్నట్లు జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. కమల్‌నాథ్ శనివారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకోవడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. కాంగ్రెస్‌ను వీడి బిజెపి లో చేరే విషయమై విమానాశ్రయంలో విలేకరులు ప్రశ్నించగా అలాందేదైనా ఉంటే ముందుగా మీడియాకే చెబుతానంటూ కమల్‌నాథ్ సమాధానాన్ని దాటవేశారు. అంత అత్యుత్సాహం పనికిరాదంటూ ఆయన మీడియాకు చురకలు అంటించారు.ఆ ఊహాగానాలను ఖండించడం లేదంటే మీరు బిజెపిలో చేరుతున్నారని భావించవచ్చా? అని ఒక విలేకరి ప్రశ్నించగా మీరు అత్యుత్సాహంతో అంటున్న ప్రతిదాన్ని ఖండించడం తన పని కాదని ఆయన వ్యాఖ్యానించారు కాగా.. ఈ ఊహాగానాలను బలపరిచే విధంగా బిజెపి అధికార ప్రతినిధి, కమల్‌నాథ్ మాజీ మీడియా సలహాదారు నరేంద్ర సలూజా కమల్‌నాథ్, ఆయన కుమారుడికి సంబంధించిన ఒక ఫోటోను సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోకు జై శ్రీరాం అని ఆయన శీర్షిక పెట్టడం విశేషం. ఇదిలా ఉండగా..మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న నకుల్‌నాథ్ తన ఎక్స్ ఖతాలోని తన ప్రొఫైల్ నుంచి కాంగ్రెస్ పేరును తొలగించడం గమనార్హం. ఇదే విషయం గురించి కాంగ్రెస్ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ సింగ్ మాట్లాడుతూ తాను శుక్రవారం రాత్రే కమల్‌నాథ్‌తో మాట్లాడానని, నెహ్రూ–గాంధీ కుటుంబంతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వ్యక్తి పార్టీని వీడతారని ఎలా ఊహిస్తామని వ్యాఖ్యానించారు. ఇలా ఉండ గా..ఇటీవలనే మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు అశోక్ చవాన్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చె ప్పి బిజెపిలో చేరారు. చేరిన కొద్ది గంటల్లోనే మహారాష్ట్ర నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బిజెపి ఆయనను నామినేట్ చేసింది. దీనికి కొద్ది రోజుల ముందే ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నాయకుడు మిలింద్ దేవర శివసేన(షిండే వర్గం)లో చేరి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కించుకున్నారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై సమావేశం



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 28 తేదీన ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్, మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో శనివారం సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించి అక్కడ పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని, పోలీసు భద్రత పటిష్టంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. ఈ నెల 26వ తేదీన పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, పోలీస్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డిఐఈవో)ఎ. గోపాల్ మాట్లాడుతూ ఈ నెల (ఫిబ్రవరి) 28వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహించే పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రత కావాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సదుపాయం కల్పించాలన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థుల కోసం ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి(డిఈవో) డాక్టర్ ఎండీ. అబ్దుల్ హై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 12033మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షల కోసం 68 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్, పోలీస్ శాఖ నుండి ఎసిపి కిరణ్ కుమార్, ఎస్పై కొమురెల్లి, రవాణా శాఖ ఎంవిఐ కె.వేణు, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఆర్టీసీ ఏడీసీ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈ అశోక్, విద్యాశాఖ ఏసిజి చలపతిరావు, జిల్లా ట్రెజరీ శాఖ సీనియర్ అసిస్టెంట్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 12వ స్నాతకోత్సవం వేడుకలు



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం లో 12వ స్నాతకోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ ,టెక్నాలోజీ, భారత ప్రభుత్వం, ముఖ్య అతిథిగా ఎస్ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. గత మూడు దశాబ్దాలుగా చైతన్య సంస్థలు, ప్రస్తుతం చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ అనేక అవార్డులు, ప్రశంసలతో నాణ్యమైన విద్యను అందించడంలో స్థిరమైన అద్భుతమైన పురోగతిని సాధించాయని ఆయన ప్రశంసించారు. గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. బలమైన పునాదులతో మాత్రమే కాకుండా, విశ్లేషణాత్మక పరాక్రమం, వినూత్న ఆలోచనలు, సజావుగా మిళితం చేసే విలక్షణమైన నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ అభ్యర్థన మేరకు యు జి సి సలహాతో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యాశాఖ విభాగం, జూలై 21 2023న ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ అనుమతితో విశ్వవిద్యాలయమును హైదరాబాద్ కు మార్చినామని, విద్య సంవత్సరం మధ్యలో అనుమతి రావడం వలన 2033/24 సంవత్సరంలో కూడా హనుమకొండ యూనివర్సిటీలోనే కొన్ని కోర్సులలో ప్రవేశాలు వారు ఇచ్చిన అనుమతితో చేసుకున్నామన్నారు. మా కళాశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి(ని)లకు అనుకున్న లక్ష్యాలను చేరుకొని, ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రతిభగల పరిశోధనలు చేసిన అధ్యాపకులకు 'చైతన్యం" పేరిట బంగారు పతకాలను అందజేశామని, ప్రస్తుతం 15 దేశాల నుండి 122 మంది విద్యార్థులు, అస్సాం, బీహార్, ఢిల్లీ, జార్ఖండ్ మహారాష్ట్ర, మణిపూర్, ఒరిస్సా, త్రిపుర, బెంగాల్ నుండి 415 మంది విద్యార్థులు వివిధ కోర్సుల విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ స్నాతకోత్సవంలో మొత్తం 756 మంది విద్యార్థులు తమ డిగ్రీలను పొందారు. ఇందులో 113 బిఎస్సి (మ్యాస్), 88 బిఎస్సి (బయాలోజీ), 49 బిఎస్సి (కాగ్నిటివ్ సిస్టమ్స్), 76 బీకాం, 10 బిబిఎం, 89 బి బి ఏ, 21 బిఎస్సి ఏ, 11 ఎం సి కెమిస్ట్రీ, 29 ఎం ఎస్ సి, బయోటెక్నాలోజీ, 9 ఎంఎస్సీ బయో కెమిస్ట్రీ, 28 ఎంఎస్సీ మైక్రో బయోలోజీ, ఏడు ఎమ్మెస్సీ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, 21 ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, 90 ఎంబీఏ, 96 ఎంసీఏ, 11 ఎం ఫార్మసీ, రెండు ఎంటెక్ విద్యార్థులు పట్టాలను అందుకున్నారన్నారు. అదేవిధంగా ఈ 12వ స్నాతకోత్సవంలో బంగారు పతకాలను సాధించిన విజేతలను (డిగ్రీ గ్రహీతల)ను అతిధులు అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి నాయకులు, ఆంధ్రప్రదేశ్ పూర్వపు పర్యాటక పంచదార కార్మిక ఉపాధి శాఖల మంత్రి పెద్దిరెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్ చక్రవర్తి, కార్యదర్శి సువర్ణదీవి, వైస్ ప్రెసిడెంట్ విక్రం రెడ్డి, వైస్ ఛాన్సర్ దామోదర్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాత్విక, రిజిస్టర్ రవీందర్, ఓ ఎస్ డి వీర వెంకటయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి అర్ధరాత్రి నుండి హయగ్రీవ చారి గ్రౌండ్ నుండి మేడారం బస్సులు

### - ఏకశిల హాస్పిటల్ ఆధ్వర్యంలో.. ఉచిత వైద్యం, మినరల్ వాటర్



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ సమ్మక్క-సారక్క మేడారం జాతర కు బయలుదేరే భక్తులకు నేటి అర్ధరాత్రి నుండి హనుమకొండ జిల్లా బాలసముద్రం రోడ్‌లోని హయగ్రీవ చారి గ్రౌండ్ నుండి ఆర్టీసీ బస్సులు బయలుదేరుతాయని, వరంగల్ నుండి, రైల్వే స్టేషన్ నుండి వచ్చే భక్తులకు అక్కడ కూడా మేడారం జాతర కోసం వెళ్లే భక్తుల కోసం క్యాంపు చేయటం జరిగిందని, ఇందులో పెద్దవారికి రూ. 250/- చిన్నారులకు రూ.140/- మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని, భక్తులు, ప్రజలు సద్వినియం చేసుకోవాలని, హనుమకొండ బస్టాండ్ నుండి మేడారంకు వెళ్లే బస్సులు ఇకనుండి హయగ్రీవ చారి గ్రౌండ్ నుండే బయలుదేరుతాయని భక్తులు గమనించాలని వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని, మినరల్ వాటర్ సౌకర్యం అందుబాటులో ఉంచామని భక్తులు సద్వినియం చేసుకోవాలని ఏకశిలా హాస్పిటల్ యజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## భద్రకాళి దేవాలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారు హర్కరా వేణుగోపాల్

**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ లోని భద్రకాళి దేవాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హార్కరా వేణుగోపాల్ రావు శనివారం భద్రకాళి దేవాలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అలాగే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ టి సి మాజీ జోనల్ చైర్మన్ ఎస్. జగన్మోహన్ రావు , భద్రకాళి దేవాలయ ఈవో శేషు భారతి, లేబర్ అడ్వైజరీ బోర్డు మాజీ మాజీ సభ్యులు. జి. నాగభూషణం , కె. ప్రవీణ్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కొత్తపల్లి ప్రసాద్ రావు , బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఉన్నారు.



## ఉన్నత ప్రమాణాలు నిర్వహించడంలో అనంతరం మోడల్ స్కూలే ఉదాహరణ



**మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్గత మార్కుల మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత మరియు ఖచ్చితత్వం కొనసాగించడానికి, మహబూబాబాద్ మండల కేంద్రంలోని అనంతారం శివారు మోడల్ స్కూల్‌ను 10వ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన బృందం సందర్శించింది. బి. సిరి నాయక్, భరత్ వ్యాస్ మరియు ఎస్. వెంకటేశ్వర్లుతో కూడిన బృందం విద్యార్థుల మూల్యాంకనంలో నిష్పక్షపాతంగా మరియు సమగ్రతను నిర్ధారించే లక్ష్యంతో అంతర్గత మార్కులను క్షుణ్ణంగా పరిశీలించింది. బి.సిరి నాయక్ నేతృత్వంలో బృందం విద్యార్థుల నోట్ బుక్స్, రికార్డులను నిశితంగా పరిశీలించి, మార్కులు పారదర్శకంగా మరియు న్యాయంగా ఇవ్వబడ్డాయో లేదో అని స్క్రూటినీ బృందం అంతర్గత మార్కుల జాబితాను శ్రద్ధగా సమీక్షించింది. సమగ్ర పరిశీలన అనంతరం, బి. సిరి నాయక్, భరత్ వ్యాస్, మరియు ఎస్. వెంకటేశ్వర్లు మూల్యాంకన ప్రక్రియ పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతర్గత మార్కుల మూల్యాంకనంలో పారదర్శకత మరియు న్యాయమైన ప్రమాణాలను సమర్థించడం వారి నిశిత పరిశీలన లక్ష్యం.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. అమరావతి స్క్రూటినీ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడం విద్యాపరమైన మూల్యాంకనాల్లో ఉన్నత ప్రమాణాలను నిర్వహించడానికి పాఠశాల పరిపాలన యొక్క నిబద్ధతను నొక్కి చెప్పింది. అనంతారం శివారు మోడల్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు కూడా పరీక్షను సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషించారు, స్క్రూటినీ బృందానికి అవసరమైన సమాచారం, సందర్భాన్ని అందించారు.ఇంటర్నల్ మార్కుల పరిశీలన బృందం అనంతారం శివారు మోడల్ స్కూల్‌ను సందర్శించడం విద్యార్థులను మూల్యాంకనం చేయడంలో పారదర్శకత మరియు నిజాయితీ పట్ల అంకితభావానికి నిదర్శనం. విద్యావ్యవస్థలో విశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు గణనీయంగా దోహదపడతాయి.ఇటువంటి కార్యక్రమాలు విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించడమే కాకుండా మూల్యాంకన ప్రక్రియ యొక్క సమగ్రతను కూడా బలోపేతం చేస్తాయి. విద్యార్థుల అభ్యున్నతికి, మొత్తం విద్యా రంగానికి అకడమిక్ మూల్యాంకనాల్లో ఉన్నత ప్రమాణాలు నిర్వహించడం ఎంత ముఖ్యమో అనంతరం శివారు మోడల్ స్కూల్ ఉదాహరణగా నిలుస్తుంది.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి: కేజీవీబీ ప్రిన్సిపాల్ వాసవి



**ఆత్మకూర్, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి, తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కేజీవీబీ ప్రిన్సిపాల్ వాసవి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, తోటి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ 10/10 మార్కులు సాధించాలని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో విద్యను అభ్యసించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ కేయూసి రోడ్‌లోని శ్రీరామ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయంలో శనివారం రూ. 15లక్షల ప్రమాద భీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కేయూ క్రాస్ రోడ్డు లోని శ్రీరామ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లో ప్రమాద భీమా చేసిన పాతకోటి లక్ష్మణ్ అనే వ్యక్తి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన భార్య పాతకోటి దుర్గా రాణి కి రూ. 15 లక్షల విలువైన ప్రమాద చెక్కును సంస్థ బ్రాంచ్ మేనేజర్ అంటి నాగేంద్ర అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు మేడిపల్లి శివకుమార్, అరుకాల హరీష్, అకౌంటెంట్ కోడూరి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఆత్మకూర్, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు, కేసిఆర్ 70వ పుట్టినరోజు వేడుకలను ఆత్మకూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ఆత్మకూర్ మండల వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ, కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్, ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి, పొగాకుల సంతోష్ గౌడ్, పార్శ రవీందర్, భాష బోయిన పైడి, నత్తి రవి, కొమ్ము కుమారస్వామి, పెరుమాళ్ళ బిక్షపతి, భాష బోయిన ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ రేవూరి సంపత్ రెడ్డి, భగవాన్ రెడ్డి, కటాక్షపు ర్ మాజీ సర్పంచ్ సర్పంచ్ మరియు తదితర నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... ఈ కార్యక్రమం తరువాత ఆత్మకూర్ సీఐ సంతోష్ ను మర్యాదపూర్వకంగా బీ ఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నాయిని విశాల్ రెడ్డి ఆధ్వర్యంలో.. హెల్త్ క్యాంప్‌లు

**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ వడ్డేపల్లి లోని పింగిలి డిగ్రీ కళాశాలలో శనివారం నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనయురాలు డాక్టర్ నాయిని గోదారెడ్డి అల్లుడు దేవన విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ గోదా రెడ్డి మాట్లాడుతూ.. వ్యక్తిత్వ వికాసం, పరీక్షల సంనద్ధత, రుతు పరిశుభ్రత, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్లపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి నెలకొకసారి నాయిని విశాల్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తామని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అనంతరం మహిళలకు సానిటరీ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అధికారులు, వివిధ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## చెర్వుగట్టులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కరోనా లాంటి మహమ్మారి మళ్లేప్పుడూ రాకుండా ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెళ్ళెంల ప్రాజెక్టు నుండి నీటి విడుదల.మొదటి విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తాం. అదే రోజు మహాత్మాగాంధీ యూనివర్సిటీ, చెర్వుగట్టులో సీఎం రేవంత్ రెడ్డిచే సమీక్ష.చెర్వుగట్టుకు రెండో ఘాట్ రోడ్డు, భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతులు కల్పిస్తాం.జిల్లాలో ప్రస్తుతం నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లంల, ఎస్ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటాం.

## డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటుకి ప్రజల మనిషి రాజన్న శంకుస్థాపన



**నల్గొండ జిల్లా, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడిపల్లి 16,వ వార్డులలో మెయిన్ రోడ్డు పక్కన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏ. ఈ, వెనల్ కుమార్, సందగళ్ళ సతీష్, ఆవుల యేసు,ఎజాస్, రాకేష్ రెడ్డి, నరసింహా, వర్కింగ్ ఇన్స్పెక్టర్ సునీల్, తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పరకాలలో సంబరంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




**పరకాల, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ పోరాట యోధుడు, తెలంగాణ రధసారధి, ఉద్యమ నాయకుడు, స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ జాతిపిత, తెలంగాణ బాపు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టినరోజును పురస్కరించుకొని కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేయాలని పరకాల పట్టణంలోని పలు వార్డులలోని ఆలయాలలో, చర్చి, మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, వార్డు కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల భాద్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

**మరిపెడ, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడలో యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పంపిణీ చేశారు. ఆస్పత్రి ఆవరణంలో మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓడి సి ఎం ఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్, మార్కెట్ మాజీ డైరెక్టర్లు మక్సుద్,గంట్ల మహిపాల్ రెడ్డి నాయకులు మాజీ సర్పంచ్లు నరసయ్య, రెడ్యా, గంధ శిరి కృష్ణ అల్వాల శ్రీనివాస్, వస్త్రం, భాస్కర్ నాయక్,వీరన్న, మరిపెడ యూత్ నాయకులు పాల్గొన్నారు.



## సాయుధ నక్సలైట్ల అరెస్టు చూపుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్





**భద్రాద్రి కొత్తగూడెం, 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు మండలం, పూసపల్లి గ్రామ అటవీ ప్రాంతం లో ఎన్ డి పార్టీకి చెందిన సాయుధులైన నక్సలైట్లు సమావేశం ఏర్పాటు చేసుకున్నారనే సమాచారంతో పోలీసు లు ఆ ప్రాంతంలో సోదా చేస్తుండగా కొందరు సాయుధులైన నక్సలైట్లు పోలీసు వారిని చూసి పారిపోతుండగా వారి వెంటపడగా 5గురు నక్సల్స్ పోలీస్ వారికి దొరికినారనీ జిల్లా ఎస్పీ రోహిత్ తెలిపారు. దొరికిన వారిలో కురసం వంజయ్య ఏ అశోక్, స్టేట్ కమిటీ సెక్రెటరీ, సిపిఐ (ఎంఎల్) ఎన్డి (పెద్ద చంద్రన్న వర్గం) పెద్ద ముత్తయ్య, 55సం. కోయ, రామగుండాల గ్రామం, బయ్యారం మండలం, మహబూబాబాద్ జిల్లా. (సాయుధ దళం,దనసరి సమ్మయ్య ఏ గోపి ఏ గోపన్న, (సిపిఐ (ఎంఎల్) ఎన్ డి రాష్ట్ర కమిటీ మెంబర్) లచ్చయ్య, 55 సం, కోయ, ఎంచన్ గూడెం గ్రామం, కొత్తగూడ మండలం, మహబూబాబాద్ జిల్లా, (సాయుధ దళ సెక్రటరీ),సనగే పొంగుల ముత్తయ్య ఏ పుల్లన్నఏ మనోజ్ లక్ష్మయ్య, ఈసలాపురం, మిర్యాలపెంట గ్రామం, బయ్యారం మండలం , మహబూబాబాద్ జిల్లా, (సాయుధ దళ కమాండర్). షేక్ మదర్ సాహెబ్ నసీర్ 54 సం, దూదేకుల, ముస్తఫా నగర్ స్ట్రీట్, బయ్యారం మండలం. మహబూబాబాద్ జిల్లా (సాయుధ దళ కొరియర్),కలకొండ సురేష్ వీరయ్య, 50స కుసుమంచి మండలం ఖమ్మం జిల్లా, వీరి దగ్గర ఒక పిస్టల్, 16 రౌండ్ల బుల్లెట్లు,5 జిలెటిన్ స్టిక్కులు, 10 డిటోనేటర్లు, 4 కిట్టు బ్యాగులు విప్లవ సాహిత్యంతో పట్టుపడ్డారని ఎస్పీ రోహిత్ తెలిపారు. 2023 సెప్టెంబర్ నెలలో ప్రభుత్వంపై సాయుధ పోరాటం చేయాలని నిర్ణయించుకొని ఒక సాయుధలం ఏర్పాటు చేసుకుని గ్రామ గ్రామాన ఎండి పార్టీ ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించుకున్నారని తెలిపారు వీరితోపాటు మరో 6 గురు పారిపోయారని వారిని వదిలేది లేదని తెలిపారు పారిపోయిన వారు ఆయుధాలతో సహా లొంగిపోవాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అనుగుణంగా జనజీవన లో కలవాలని తెలిపారు.

## కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని కలిసిన ఎన్నారై చింత ప్రవీణ్ కుమార్



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదు లోని గాంధీభవన్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఐఓసీ యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ (ఎన్నారై), అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని, అందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, వరంగల్ ఎంపీ టికెట్ పై చింత ప్రవీణ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 19న సోమవారం రాహుల్ గాంధీ ని లక్నో లో కలవడానికి సమయం ఇచ్చారని, వరంగల్ పార్లమెంట్ లో అభివృద్ధిని అడ్డుకునేలా ఎన్నెన్ని అవకతవకలు ఉన్నాయో రాహుల్ గాంధీ కి వివరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. చింత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్యాదే నవీన్, కన్నాల రవికుమార్, హనుమకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్లకు మొక్కులు చెల్లించిన ప్రభుత్వ సలహాదారు హార్కరా వేణుగోపాల్ రావు



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవమైన మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్ల ను, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హార్కరా వేణుగోపాల్ రావు దర్శించుకుని, మొక్కులు చెల్లించారు. అయన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ , ఎస్ పి డాక్టర్ పి. శబరీష్ అయనకు గట్టమ్మ దేవాలయం వద్ద పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయం సందర్శించుకొని, అక్కడ నుండి నేరుగా మేడారం చేరుకొని వనదేవతలను సందర్శించుకొని మొక్కులు అప్పజెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అలాగే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ తులాభారం వేసి నిలువెత్తు బంగారం తల్లులకు సమర్పి ంచుకున్నారు. మేడారం మహాజాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి డా.ధనసరి అనసూయను కలిశా రు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ టి సి మాజీ జోనల్ చైర్మన్ ఎస్. జగన్మోహన్ రావు, లేబర్ అడ్వైజరీ బోర్డు మాజీ మాజీ సభ్యులు. జి. నాగభూషణం , కె. ప్రవీణ్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కొత్తపల్లి ప్రసాద్ రావు, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఉన్నారు.



## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా శుభాకాంక్షలు

### - తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్



**పరకాల, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన సందర్భంగా ఈరోజు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ మరియు సమన్వయకర్తల కమిటీ మాజీ ఎమ్మెల్యే బిక్షపతి ఇంటికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కలుపుకొని పోతూ పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ మొలుగూరి బిక్షపతి చేరికతో కాంగ్రెస్ పార్టీకి కొండంత బలం వచ్చిందని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మొలుగూరి బిక్షపతి సలహాల మేరకు పరకాల లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని , ఎక్స్ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నాల గోనాదు ,పరకాల పట్టణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు, ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్, సురా సతీష్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయకర్తలు కొలుగూరి రాజేశ్వరరావు, బుర్ర రాజమౌళి ,రంజాన్ అలీ, మెరుగు శ్రీశైలం ,సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం శివ, మరియు ఎండి సాబీర్, బొచ్చుకట్టయ్య, ఏక బొబ్బిలి, జి రమేష్ ,ఎండి షఫీ, ఎండి అసిఫ్, సాదిక్ పాషా, తిరుపతిరావు, కిషోర్, బొచ్చు బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతి గౌరవం కేసీఆర్

### - ఘనంగా కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు

### - బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వరాష్ట్ర సాధించిన ఉద్యమకారుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, సాధించిన తెలంగాణను దేశంలోనే అగ్రభాగాన నిలిపిన పరిపాలన దక్షుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కెసిఆర్ 70 జన్మదిన వేడుకలను బిఆర్ ఎస్ పార్టీ హనుమకొండ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన అభివృద్ధి ప్రదాత తెలంగాణ హక్కుల కోసం తెగించి కొట్లాడే పోరాట యోధుడు కేసీఆర్ అని అన్నారు. అదే విధంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, మాజీ కుడా చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబానికి అండగా బిఆర్ఎస్

### - మృతి చెందిన కార్యకర్తల కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన అరూరి



**హసన్‌పర్తి, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ వరంగల్ 65, 66 వ దివిజన్ హసన్ పర్తి మరియు సుబ్బయ్యపల్లి గ్రామాలకు చెందిన బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తలు అరేపల్లి సుధాకర్ మరియు చుంచు రవి లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బిఅర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ సభ్యత్వం ద్వారా వారికి మంజూరు అయిన 4 లక్షల రూపాయల చెక్కులను స్వయంగా వారికి గడపలకు వెళ్లి బాధిత కుటుంబాలకు అందజేసిన బి అర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట నియోజకవర్గ మాజి శాసనసభ్యులు ఆరూరి రమేష్. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో బి అర్ ఎస్ పార్టీ కార్యకర్తలు చుంచు రవి మరియు అరేపల్లి సుధాకర్ గార్లు మృతి చెందడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ తరుపున వారి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు అధికారం శాశ్వతం కాదని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకోవడమే బిఆర్ఎస్ పార్టీ ఎజెండా అని అందుకే వారి పార్టీ ఇన్సూరెన్స్ సభ్యత్వం ద్వారా మంజూరు 4 లక్షల రూపాయల చెక్కులను ఈరోజు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబాలకు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్

### - ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వీరబాబు





**మరిపెడ, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మరిపెడ మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు వారి టాలెంట్ ని వెలికి తీయడం కోసం ఈరోజు టాలెంట్ టెస్ట్ బంగ్లా ఠాగూర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ కు 800 మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యారు ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు మార్చ్ లో జరగనున్న పబ్లిక్ ఎగ్జామ్స్ భయం పోగొట్టడం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ వీరబాబు అన్నారు విద్యార్థులకు ఫస్ట్ బహుమతి 5000 రూపాయలు రెండవ బహుమతి 3000 రూపాయలు మూడో బహుమతి 2000 రూపాయలు మనీ రూపంలో ఇవ్వడం జరుగుతుందని వారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భూక్య కళ్యాణ్ అజ్మీర అరవింద్ నవీను హనుమంతు సాయి అజిత్ కేశవ ప్రణయ్ బాబురావు భాస్కర్ ఠాగూర్ కాలేజ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి రమేష్ వివిధ స్కూల్స్ యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరిపెడ మండలం బెల్టు షాపులలో ఏరులై పారుతున్న మద్యం



**మరిపెడ, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మద్యం బాటిళ్లను బెల్టు షాపులకు డోర్ డెలివరీ చేస్తున్నాన ఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో వైరల్ గా మారింది. వైన్స్ ఓనర్లు సిండికేట్ గా మారి లిక్కర్ కాటన్ లు ఆటోలో తీసుకుని వచ్చి బెల్టు షాప్ లకు సప్లై చేస్తున్నారు. ఎల్లంపేట స్టేజి వద్ద లిక్కర్ బాటిళ్ల వాహనంలో ఉన్న ఒక వ్యక్తిని నిలదీయగా, తన యజమానే లిక్కర్ బాటిల్లను డోర్



డెలివరీ చేపిస్తున్నట్లు వివరణ ఇచ్చారు. షాపులు దక్కించుకున్న ఓనర్లు సిండికేట్ గా మారి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నరు ఎమ్మార్పీకి అమ్మితే గిట్టుబాటు కాదంటూ ప్రతి బ్రాండ్ కు 20 అదనంగా వసూలు చేస్తున్నారు తాజాగా లిక్కర్ ను వివిధ వాహనాల ద్వారా నేరుగా బెల్ట్ షాపులకే తరలించి అక్కడి నుండి వీలైనంత ఎక్కువ అమ్మకాలకు సాగించేలా ప్లాన్ చేస్తున్నారు. సరైన అనుమతి లేకుండా మద్యం బాటిలను డోర్ డెలివరీ చేయడం చట్ట విరుద్ధమైనప్పటికీ, మద్యం ఇలా బెల్టు షాపులకు ఏరులై పారటం చూసి స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా మద్యం విక్రయాలు మరియు పంపిణీకి సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# బయ్యారం ఏజెన్సీలో కూంబింగ్.. భయాందోళనలో ప్రజలు..



**బయ్యారం, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** సీపీఐ(ఎంఎల్?) న్యూ డెమోక్రసీ గ్రూప్ కు చెందిన అజ్ఞాత దళాలు సంచరిస్తున్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి సమాచారం అందింది.దింతో పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో శనివారం తెల్లవారు జాము నుంచి కూంబింగ్ నిర్వహిస్తున్నట్లుగ తెలుస్తోంది.మరోవైపు పోలీసులు అదుపులోకి తీసుకున్న న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళ కమాండర్లు, సభ్యులను విడుదల చేయాలంటూ న్యూ డెమోక్రసీ శ్రేణులు పలుచోట్ల నిరసన వ్యక్తం చేయగా,పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు.రాష్ట్ర కార్యదర్శి అశోక్ అలియాస్ వజ్జయ్య, వరంగల్ జిల్లా కార్యదర్శి గోపన్న అలియాస్ దనసరి, వీరితో పాటు మరి కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ గ్రామాల్లో ఒక్కసారిగా అలజడి నెలకొంది.శనివారం ఉదయం నుంచే ప్రత్యేక పోలీస్ బలగాలు తనిఖీ చేపట్టాయి.పోలీసుల కూంబింగ్‌తో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఏజెన్సీ గ్రామాలైన లక్ష్మీపురం, మిర్యాలపెంట, సాంబ తండా, ఇసుక మేది, చింతల తండా తదితర గ్రామాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.అనుమానిత ఇళ్లలో సైతం తనిఖీ చేసారు.అనుమానితులను విచారించి వదిలిపెడుతున్నారు.అటవీ ప్రాంతం, పంట చేనులను సైతం పోలీస్ బలగాలు వదలడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వందలాది మంది స్పెషల్ పార్టీ పోలీసులు జల్లెడ పడుతున్నారు. గ్రామాల్లో ఇంటింటికి సోదాలు నిర్వహిస్తున్నారు.అణువణువూ గాలిస్తున్నారు. ఎప్పుడు,ఎక్కడ,ఏమి జరుగుతుందో అని ఆయా గ్రామస్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడుపు తున్నారు.ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండటానికే పోలీస్ బలగాలు సంచరిస్తున్నాయని, దింతో ఎవరికీ ఇబ్బంది లేదని పోలీస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## గుర్తు తెలియని వాహనం డీ కొనడంతో యువకుడి మృతి



**కామారెడ్డి, ఫిబ్రవరి 17 (పీసీ డబ్ల్యూ న్యూస్):**బీర్కూర్ మండల కేంద్రంలోని మంజీర నది బ్రిడ్జ్ పై రాత్రి గుర్తు తెలియని వాహనం డీ కొనడంతో బీర్కూర్ గ్రామానికీ చెందిన బుజ్జమల కుర్మ రాజు (35) అక్కడికక్కడే మృతి చెందాడు.గొర్రెలు కాచీ కుర్ల గ్రామం నుండి బీర్కూర్ వస్తుండగా ఈ సంఘటన జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# హర్యానాలో కురుమ సంఘం భవనానికి కృషి చేస్తా : గవర్నర్ బండారు దత్తాత్రేయ



**అబిడ్స్,ఫిబ్రవరి 17 (పీసీ డబ్ల్యూ న్యూస్):** హర్యానా రాష్ట్రంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించేందుకు కృషి చేస్తానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ 2024 సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించి, చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరంఉందని పేర్కొన్నారు. హర్యానాలో కురుమ అకాడమిక్ హాస్టల్ భవనం కోసం స్థలం కావాలని ఎమ్మెల్సీ కోరగా ప్రభుత్వం తరపున కేటాయించేందుకు గాను తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ కర్నాటక మంత్రి హెచ్‌ఎం రేవన్న మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 12 కోట్ల మంది కురుమలు ఉన్నారని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కురుమలను పిలుచుకుంటారని తెలిపారు.ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దశల వారీగా కురుమ వసతి హాస్టల్ భవనాలను నిర్మించి అందులో అకాడమిక్ స్టడీ సర్కిల్‌లను ఏర్పాటు చేసి నిరుపేద కురుమలకు ఐఏఎస్, ఐపీఎస్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ సమావేశంలో షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎహెచ్ విశ్వనాథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూరుగడ్డ నాగేష్, క్యామ మల్లేషం, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు, జున్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా వెలుగు సంఘం(మాట) ఆధ్వర్యంలో.. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ లోని దేశాయిపేట రోడ్‌లో గల ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం రోజున జున్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా తెలుగు సంఘం (మాట) సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జున్ను పరంజ్యోతి ఫౌండేషన్ చైర్మన్ జున్ను పరంజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నగరంలో పుట్టి విదేశాలలో స్థిరపడి తన మాతృభూమి ప్రజల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు. బాల్య దశలో ఉపాధ్యాయులు చెప్పే విషయాల పట్ల శ్రద్ధ వహించినట్లయితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు.జున్ను పరంజ్యోతి మాట్లాడుతూ.. సమాజంలో వివిధ చెడు అలవాట్లతో ఐదు రకాల క్యానర్లు ప్రాణంతకరంగా మారుతున్నాయని అన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే చాలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ ప్రాణాంతకమైన వ్యాధులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నా వ్యాధిగ్రస్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదని తెలిపారు. తొలి దశలోనే క్యాన్సర్ నిర్ధారణ అయితే చికిత్స ద్వారా జీవిత కాలాన్ని పొడిగించిన వారమవుతామనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. మాట వ్యవస్థాపక సలహాదారులు ప్రదీప్ సామల మాట్లాడుతూ మనం ఎదుగుతూ సామాన్యుల హితం కోసం చేతనైన సహాయం చేయాలనే ఉద్దేశంతో 'మాట'ను ఏర్పాటు చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 800మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ్ సేవా కార్యక్రమాల నిమిత్తం లక్ష నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట అధ్యక్షులు గానగోని శ్రీనివాస్, మాట ఇండియా కోఆర్డినేటర్ విజయభాస్కర్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ జున్ను కిరణ్‌కుమార్, ఒయాసిస్ పూర్వ విద్యార్థులు దినేష్, వైద్యులు చంద్ర, మాదాసి ప్రణయ్, ప్రహర్ష, రిటైర్డ్ ఎంఈవో ఎం.సదానందం, బన్ను అరోగ్యదా సేవ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమానమైన రాజకీయ అవకాశాల ఏర్పాటే ఈ విజ్ఞప్తి లక్ష్యం



**మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గాంధీ భవన్‌లో ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్సి గారిని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ఏకలవ్య సోదరులతో కలిసి రాజకీయంలో ఏరుకుల కులస్తులకు జరుగుతున్న అన్యాయాలను దృష్టికి తెచ్చారు.అనుభవం ఉన్న కాంగ్రెస్ నాయకుడు రాయపురం సాంబయ్యకు మహబూబాద్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని ఏకలవ్య సోదరులు కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా అభ్యర్థించారు.తెలంగాణలో ఏకలవ్య కులాలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పించడం యొక్క ప్రాముఖ్యతను వారి అభ్యర్థన నొక్కి చెబుతుంది. తమ పోరాటానికి మద్దతుగా ఎరుకల కులస్తులను కాంగ్రెస్‌లో నామినేటెడ్ పదవుల్లో చేర్చి అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ఈ చొరవ రాజకీయ రంగంలో విభిన్న కమ్యూనిటీలను కలుపుకుపోవడానికి మరియు ప్రాతినిధ్యం వహించడానికి విస్తృత పిలుపును ప్రతిబింబిస్తుంది. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయమైన మరియు సమానమైన రాజకీయ అవకాశాలను ఏర్పాటు చేయడం ఈ విజ్ఞప్తి లక్ష్యం.సుల్తాన్ యాదగిరి, కింసారపు చిన్న ఎల్లయ్య, మాన్పాటి వినోద్ కుమార్, బుడ్డ సత్యనారాయణ, కూరాకుల కృష్ణ, శివకుమార్ బాణాపురం, రఘు దేవర, ధనుంజయ రమేష్ మరియు నల్గొండ బిక్షం వంటి వ్యక్తుల ప్రమేయం ఈ రాజకీయ సమ్మిళిత అభ్యర్థన వెనుక సహకార ప్రయత్నాలను మరియు సామూహిక స్వరాన్ని సూచిస్తుంది. ఈ విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ఎలాంటి స్పందన, చర్యలు తీసుకుంటుందో రానున్న రోజుల్లో వెల్లడి కానున్నాయి.

# ఎంపీడీవో బదిలీపై వీడ్కోలు సమావేశం

**హసన్పర్తి, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్పర్తి మండల ఎంపీడీవో గా రామకృష్ణ అందించిన సేవలు మరువలేవని అన్నారు. శనివారం హసన్పర్తి మండల కేంద్రంలో సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ బదిలీపై ములుగు కు వెళ్తుండగా శనివారం ఘనంగా ఆయనకి తోటి ఉద్యోగస్తులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ చేసిన సేవలను పలువురు ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరితో సోదర భావంతో కలిసిమెలిసి ఉండేవారని ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ,వారితో కలిసిమెలిసి ఉండేవారని వారు తెలిపారు. ఎంపీడీవో రామకృష్ణ బదిలీపై వెళ్తుండడం తమకు ఎంతో బాధ కలిగిస్తుందని తోటి ఉద్యోగస్తులు ఆయనతో ఉన్నటువంటి అనుబంధాలను పంచుకున్నారు. మండల్ డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్, రహీం పాషా, ఆర్ఐ కుమారస్వామి, ఎంపీపీ, జడ్పిటిసి మాజీ సర్పంచులు ఉద్యోగస్తులు పంచాయితీ కార్యదర్శులు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మిషన్ భగీరథ ఉద్యోగస్తులు చాతల సదానందం కారోబారి అండ్ బిల్ కలెక్టర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అందరు పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**హసన్‌పర్తి, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్‌పర్తిలోని దేవన్న పేటలో తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా 65 వ డివిజన్ కార్పొరేటర్ గుగులోతు దివ్య రాణి – రాజు నాయక్ హాజరై పుట్టినరోజు కేకును కట్ చేసి కె సి ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ గ్రామ అధ్యక్షులు పోలేపెల్లి రాజు (మైకేల్) మాజీ సర్పంచ్ చుంచు రవి, చుంచు విజేందర్, సూరం కరుణాకర్, పొలేపల్లి సాంబయ్య, సూరం రాజు, చుంచు సదానందం, విశ్వనాథ్, మేకల సుదన్, సందెల రాజు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ సలహాదారు హార్కరా వేణుగోపాల్ రావు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ టి సి మాజీ జోనల్ చైర్మన్ ఎస్. జగన్మోహన్ రావు, లేబర్ అడ్వైజరీ బోర్డు మాజీ మాజీ సభ్యులు. జి. నాగభూషణం , కె. ప్రవీణ్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కొత్తపల్లి ప్రసాద్ రావు , బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు యూత్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూత్ ఆధ్వర్యాన ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ వద్ద కేసీఆర్ గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.కేసీఆర్ కటౌట్ కు పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, సుమారు 1000మంది పేదలకు అన్నదానం చేయడం జరిగింది. వద్దిరాజు రవిచంద్ర యూత్ సభ్యులు సుంకర చిరంజీవి,ఆకుల సాయి, తుపాకుల సాయి, మహ్మద్ కరీం, జూపల్లి ప్రవీణ్, మహ్మద్ క్షారు , జగదీష్, అఖిల్, క్రాంతి,తరుణ్,అజయ్,సోందు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 మంది దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ






**ఖమ్మం, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఎన్.ఆర్.ఐ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో గణేష్ బోనాల నిలయం లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా మునిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి పాల్గొని 25 మంది దివ్యాంగులకు 3 లక్షల రూపాయలు విలువచేసే వీల్ చైర్స్ లను , ఎంబీబీఎస్ చదువుతున్న బీదా విద్యార్థికి 1 లక్ష రూపాయలు బట్టినేని ట్రస్ట్ వారు అందజేశారు . దివ్యాంగులకు , పేద విద్యార్థులకు నిరుపేద మహిళలకు ఎన్నారై ఫౌండేషన్ వివిధ రకాల సేవలతో పాటు , జీవితాల్లో వెలుగులు నింపటం అభినందనీయమని మునిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వం తరపున దివ్యాంగులకు సహాయ కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయటం , దివ్యాంగుల జీవితాలకు లబ్ధి చేకూర్తుందని తెలిపారు. ఫౌండేషన్ ఫౌండర్ బయ్యన బాబు , అధ్యక్షులు బోనాల రామకృష్ణ , ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో 54 డివిజన్ కార్పరేటర్ మిక్కిలినేని మంజుల మిక్కిలినేని నరేంద్ర చౌదరి , బట్టినెని నాగ ప్రసాద్, కోశాధికారి పసుమర్తి రంగారావు, వాసిరెడ్డి అర్జునరావు, ముదాలగర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్**



**బయ్యారం,17(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం లోని గంధంపల్లి సెంటర్లో కెసిఆర్ 70వ, జన్మదిన వేడుక సందర్భంగా బి.ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, శివాజీ, నీలారపు సంపత్ యాదవ్ , రేఖ యాకయ్య, కొత్తపేట గ్రామ అధ్యక్షుడు, రావూరి శరత్ బాబు, కీర్తి ఉదయ్, మండ నవీన్ మరియు బిఆర్ఎస్ మండల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బదిలీపై వచ్చిన అధికారులను కలిసిన ప్రెస్క్లబ్ సభ్యులు



**బయ్యారం,17(పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే పార్లమెంటు సర్వత్రిక ఎన్నికల నేపద్యంలో మండలంలో మండల తహాశీల్దార్ గా ఇమ్మానియల్ బదిలిపై వెళ్లగా వారి స్తానంలో ఏం.డి సాదియా సుల్దానా బాద్యతలు స్వీకరించారు . అదేవిదంగా మండల అభివృద్ది అధికారి సత్యనారాయన రెడ్డి బదిలిపై వారి స్తానంలో బి, శ్రీనివాస్ బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బయ్యారం ప్రెస్ క్లబ్ 348/ 2021 అద్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆద్వర్యంలో క్లబ్ సభ్యులు వారికి బోకే, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలో అధికారులు, ప్రెస్ వారు సహకారంతో సమస్యలను సమన్వయంగా పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయని ఆశా బావం వ్యక్తం చేశారు.ఎప్పుడైనా నేరుగా కలువ వచ్చని , ఏమైనా మండల సమస్యలు ఉంటే మాదృష్టికి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఇంద్రారెడ్డి, మునేందర్ ,కపిల్ కుమార్,నర్సయ్య , జిలాని, ప్రకాష్ రెడ్డి , మంగిలాల్, సురేష్, వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం పిఎసిఎస్లో బారీగా అక్రమాలు జరిగాయి విచారణ చేపట్టండి

**- బాద్యులపై చర్యలు తీసుకోవాలి: సొసైటి డైరక్టర్ల డిమాండ్**





**బయ్యారం,17(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం రైతు సహకార సంఘంలో సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి రైతుల,డిసిసి నుండి వచ్చే డబ్బులను ఇతర లావాదేవీలలో బారీగా అక్రమాలకు పాత్పడ్డారని,వారిపై విచారణ చేపట్టి నిజా, నిజాలను నిగ్గు తేల్చాలని డైరక్టర్లు కన్నె బోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా శనివారం సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సొసైటిలో 13.2.2022 సమయంలో సంఘంలో 54 లక్షల రూపాయలు లెక్కల్లో తేడా ఉందని దానిపై సమాదానం చెప్పాలని సంఘం సభ్యులకు నోటీసులు ఇవ్వాలని జిల్లా డిసిసి అప్పటి అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించినా వాటిని సభ్యులకు ఇవ్వకుండా వారిని పక్కదారి పట్టించి,తీర్మాణం రికార్డులపై సభ్యలపై గుడ్డిగా సంతకాలు చేయించారని ఆరోపించారు. సిమెంటు,ఫెర్టిలైజర్ అండ్ ఫెర్టిసైడ్ అమ్మకాలు,రైతుల కు సంఘం నుండి ఇచ్చే అప్పుల విషయంలో అక్రమాలు జరిగినట్లు మా దృష్టికి ఈ మద్య కాలంలో వచ్చిందని, సంఘంలో ఏం జరుగుతుందో తెలియ పర్చకుండా వారికి అనుకూలంగా వ్యవహరించే డైరక్టర్లతో రహస్య సమావేశాలు ఏర్పాటు చేసి మాపై బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు . సంఘంలో 22 నెలలు కావస్తున్నా నిధుల గోల్ మాల్ జరిగినా తనకున్న పలుకుబడితో రహస్యంగా సంఘంను లూటి చేశారని ఆరోపించారు.నేటికి రైతుల పాస్ బుక్ లు సంఘంలోనే ఉంచుకొని వారు ఇష్టాను రీతిలో అప్పులు ఇచ్చినట్లు రాసుకుంటున్నట్లు మాదృష్టికి వచ్చిందని సంఘం సబ్యులకు అప్పులు ఇస్తే వాటి పొందు పరిచి రైతులకు తిరిగి ఇవ్వకుండా ఉండటంలో రహస్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు రావల్సిన బస్తాల,రవాణా చార్జీలు ఇంత వరకు ఇవ్వకుండా మీ వద్ద సొసైటి ద్వారా దాన్యం కాగితాలు ఉన్నాయా అంటూ ఎదురు దాడి చేస్తూ రైతులకు రావల్సిన వాటిని పక్కదారి పట్టించారని ఆరోపించారు. సొసైటి బాగు కోసం అద్యక్షుడు జేబులో డబ్బులు ఖర్చు చేశాడని అవాక్కులు పేలడం సొసైటి ఏర్పడిన నాటి నుండి ఇలాంటి సంఘటన జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రభుత్వం ఆర్థిక నేరానికి పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని , వెంటనే అవినీతికి పాల్పడిన సొసైటి అద్యక్షుడిని తొలగించాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా విచారన చేపట్టాలని , అద్యక్షుడు అతనిని కొనసాగిస్తే రికార్డులు మాయం చేసే ప్రమాదం ఉందని అన్నారు.22 నెలలు కావస్తున్నా ఇంత వరకు అధికారులు నిగ్గు తేల్చక పోవడం ఏమిటని అధికారుల తీరుపై మండి పడ్డారు. రైతులకు న్యాయం జరుగని ఎడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం సొసైటి డైరక్టర్లు వద్దునూరి యశోద, గాడదుల కేతమల్లు, బండారి మల్లయ్య , తదితరులు పాల్గొన్నారు. **అసిస్టెంట్ డిసిఓ విచారణ:** దీనిపై మహబూబాబాద్ జిల్లా డిసిసి అధికారి ఖర్షిద్ వివరణ కోరగా వారు గతంలో జరిగిందని తెలిసింది. దీనిపై విచారణ విషయాలు నాకు తెలియదు,దీనిపై మరోసారి పరిశీలించి చర్యలు తీసుకు ంటామని , దీనిపై శనివారం సభ్యులు చేసిన ఆరోపనలపై జిల్లా అస్టింటెట్ డిసిసి రాజేష్ ను పంపిం చి వారి వద్ద తగు సమాచారం సేకరించి పై అధికారులకు తెలియ చేస్తామని వివరన ఇచ్చారు.

## ఆదరించి ఆశీర్వదించండి

**- వరంగల్ పార్లమెంటు స్థానానికి పోటీకి సిద్ధమంటున్న ఆశన్న**



**తొర్రూర్, ఫిబ్రవరి 17, (పిసిడబ్ల్యూ న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన మంగళపల్లి ఆశయ్యా వరంగల్ పార్లమెంట్ బరిలో ఉంటానని ఆశాభావం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీలో ఎన్నో సేవలు చేసిన తనను పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేసి ఆశీర్వదించాలని కోరారు. గత 30 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్నానని గతంలో ఎంపీటీసీగా చేసి తొర్రూర్ పట్టణ ప్రజలకు అనేక సేవల అందించానని గుర్తు చేశారు. తొర్రూర్ మాజీ ఎంపీపీ కర్ణ సోమయ్యకి ప్రధాన అనుచరుడిగా ముద్ర వేసుకున్నానని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సమయంలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగిందని అన్నారు. సామాజిక సమీకరణలో భాగంగా వరంగల్ పార్లమెంటు స్థానానికి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించడంతో నేను కూడా ఎంపీ టికెట్ ఆశిస్తున్నానని వారు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అధిష్టారు పార్టీకి చేసిన సేవకు గుర్తింపుగా వరంగల్ పార్లమెంటు స్థానానికి తనకే కేటాయించాలని ఆయన కోరుతున్నారు.

## ఘనంగా కెసీఆర్ జన్మదిన వేడుకలు

**సంగెం, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసీఆర్ 70వ పుట్టినరోజు వేడుకలను సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు,తెలంగాణని బంగారు తెలంగాణగా తయారు చేసిన ఒకే ఒక్కడు కేసీఆర్ అని అన్నారు.మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి మాట్లాడుతూ...ఏర్రలు బారిన నేలలకు కాళేశ్వరంతో పచ్చగా మార్చి రైతులను రాజులు చేసిన ఘనత కెసీఆర్ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, గుండేటి బాబు,కక్కేర్ల కుమారస్వామి,గన్ను శారద సంపత్,వాసం రజిత సాంబయ్య,ఎంపీటీసీలు మెట్టుపెల్లి మల్లయ్య,రంగరాజు నరసింహస్వామి,కట్ల సుమలత నరేష్, దోపతి సమ్మయ్య, కోడూరి సదయ్య,కడుదూరి సంపత్, కాగితాల జగన్నాథ చారి,కక్కేర్ల శరత్,మండల యూత్ అద్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,ఎస్సీ సెల్ అద్యక్షుడు చిర్రా రాజు కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ పోశాల ప్రవీణ్,వివిధ గ్రామాల అధ్యక్షులు ఎండీ మైనుద్ధిన్,పూరం శ్రీనివాస్,యూత్ ఉపాధ్యక్షులు న్యాల అశోక్ యాదవ్,చిర్ర సాంబరాజు,చిర్ర రాజు,చిర్ర ప్రకాష్, గుగులోతు వెంకటేష్,వర్కాల రవి,కృష్ణ ప్రసాద్,రమేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ



**మహబూబాబాద్, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్లోని 31 పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ ఫిబ్రవరి 17న క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల పంపిణీ శనివారం రాత్రి ఐడీఓసీలో జరిగింది. పంచాయతీ కార్యదర్శుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం ఎంత ముఖ్యమో కలెక్టర్ అద్వైత్ కుమార్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్తో పాటు జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ చర్య జిల్లాలో పంచాయతీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించి, సామర్థ్యాన్ని పెంచుతుందని భావించవచ్చు.

## మేడారం జాతరలో తొలిసారి బైక్ అంబులెన్స్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కుంభమేళగా పిలుచుకునే మేడారం సమ్మక్క సారక్క జాతర కోసం ప్రభుత్వం తొలిసారి బైక్ అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చింది.తాడ్వాయి మండలంలోని మేడారంలో ఈ నెల 21 నుంచి 24 వరకు సమ్మక్క సారక్క జాతర జరగనున్న విషయం తెలిసిందే. కోటి మందికి పైగా భక్తులు సందర్శించే మేడారం జాతర కోసం శనివారం మేడారం గిరిజన మ్యూజియంలో బైక్ అంబులెన్స్ లను రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, హెల్త్ కమిషనర్ ఆర్ వి కర్ణన్, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ప్రత్యేక అధికారులు ఎస్. కృష్ణ ఆదిత్య,రాధిక గుప్త, ప్రతిమ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ.. మేడారం జాతర లో భక్తుల రద్దీ పెరుగుతుందని,ఆపద సమయంలో భక్తులకు సేవలు అందించడానికి నూతనంగా బైక్ అంబులెన్స్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.జాతరలో 40 బైక్ అంబులెన్స్ లు ఏర్పాటు చేశామని,ఇందులో 21 రకాల వస్తువుల కిట్ ద్వారా భక్తులకు వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రద్దీ ఉండే ప్రాంతాలలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాత రకు వచ్చే భక్తులు ఇబ్బందులూ పడకుండా సమన్వయంతో దేవతల దర్శనం చేసుకోవాలని ఆపద సమయంలో సేవలు అందించే అంబులెన్స్ కి దారి ఇవ్వాలని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా వైద్య అధికారి ఆలెం అప్పయ్య ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుదలతో చదవాలి....!

**- టియూడబ్లూ ఐజేయూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**



**కురవి, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామంలోని జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో చదివి 10వ తరగతి పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులకు శనివారం పరీక్షప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, ఇతర పరీక్షసామాగ్రిని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అందజేశారు. ఈనెల 18వతేదీన ఆదివారం సిహెచ్ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కౌన్సిల్ సభ్యులు మలిశెట్టి వేణు ఆధ్వర్యంలో ఈ ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ లచ్చిరాంనాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలని, మంచిఫలితాలు సాధించాలని కోరారు. మీ..తల్లిదండ్రులు, మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని తాము కష్టపడుతూ మిమ్మల్ని చదివిస్తున్నారని, మీరు వారిని మనసులో తలుచుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత శ్రేణి ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని వారి శిక్షణలో మీరు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. సమయాన్ని వృథా చేయరాదని, పరీక్షలు వచ్చేంతవరకు ప్రతి నిమిషాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ పరీక్ష సామాగ్రిని అందించారు. తన జన్మదినోత్సవం సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కౌన్సిల్ సభ్యులు మలిశెట్టి వేణుకు, సీరోలు మండల టియుడబ్ల్యూజే(ఐజేయు)శాఖకు జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సీరోలు మండల ప్రధానకార్యదర్శి మద్ది వీరన్న, మండల నాయకులు జెర్రిపోతుల మహేష్, పగడాల క్రిష్ణారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు. నేడు ఆదివారం పుట్టినరోజు జరుపుకోబోతున్న టియుడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ధర్మకర్తల మండలి సభ్యులకు ఎమ్మెల్యే ప్రసన్న సూచన



**నెల్లూరు జిల్లా, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జొన్నవాడలోని కామాక్షితాయి ఆలయం వరదరాజ స్వామి ఆలయానికి రాష్ట్రవ్యాప్తంగా భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా భక్తిలో సేవలు చేయాలని ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులకు సూచించారు. జొన్నవాడ కామాక్షితాయి ఆలయ ఆవరణంలో శనివారం వరద రాజస్వామి పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం జరిగింది. ఈఓ గిరి కృష్ణ పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ కామాక్షితాయి ఆలయ చైర్మన్గా ఎన్నికైన మావులూరు శ్రీనివాసులు రెడ్డి వరదరాజస్వామి ఆలయ చైర్మన్ గా ఎన్నికైన పే సాగర్ పాలకమండలి సభ్యులను అభినందించారు. పాలకమండలి నియమానికి సహరించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి కి కి దేవాదాయశాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి చైర్మన్లు పాలక మండలి సభ్యులు అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. చైర్మన్గా ఎంపికైన మావులూరు శ్రీనివాసులు రెడ్డిని సాగర్ లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఏఏ ల్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, డిసిఎం ఎస్ వీరి చలపతిరావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, ఏపీ డీఎల్ఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి,సొసైటీ చైర్మన్ కొండ్లపూడి శ్రీనివాసులు రెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, పనేందర్ రెడ్డి, గూడూరు ప్రభాకర్, రెడ్డి,వడతా కిష్టయ్య, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.